

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 07 మార్చి 2024




## జనసేన సిబ్బంది నివాసాల్లో పోలీసుల సోదాలు అప్రజాస్వామికం



శతఘ్ని న్యూస్: * జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్
* మంగళగిరి ప్రాంతంలో జనసేన పార్టీకి పని చేసే సిబ్బంది నివసించే అపార్ట్ మెంట్లో పోలీసులు సోదాలు చేయడం కక్ష సాధింపు చర్య అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల * వైసీపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో విమర్శించారు. వారి గదుల్లోకి వెళ్ళి ఎలాంటి కారణం చెప్పకుండా భయభ్రాంతులకు గురి చేసే విధంగా పోలీసుల వ్యవహార శైలి ఉంది.
* ఈ తీరు చూస్తే కచ్చితంగా పోలీసులను ఉపయోగించి సిబ్బందిని, తద్వారా జనసేనను వేధించాలనే దురాలోచనతోనే వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది అనిపిస్తోంది. రాత్రి 10 గం.లకు రావాల్సిన అవసరం ఏమిటి? ఏ సమాచారం ఆధారంగా చేసుకొని అక్కడికి వచ్చారో చెప్పాలి.
* వైసీపీ చేస్తున్న రాజకీయ కక్ష సాధింపులకు పోలీసులు పావులుగా మారడం అప్రజాస్వామికం. ఈ చర్యలను ప్రతి ప్రజాస్వామికవాదులు ఖండించాలి.
* ఈ అప్రజాస్వామిక చర్యలపై మా మిత్ర పక్షాలైన తెలుగుదేశం, బీజేపీలతో చర్చించి ఆందోళనకు పిలుపునిస్తామని శ్రీ నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

## ముంజేరు గ్రామంలో వైఎస్ఆర్సిపికి బిగ్ షాక్




శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, ముంజేరు పంచాయితీలో అవినీతి, అరాచక పాలన చేస్తూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సహజ వనరులను దోచుకు తింటూ 2019 వైసిపి పార్టీ గెలుపు కోసం కష్టపడిన నేతలను, కార్యకర్తల సేవలను విస్మరించి, అడ్డగోలుగా వ్యవహరిస్తూ, అసమర్ధ పాలన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు వ్యవహార శైలికు విసుగు చెంది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు ఆయన రాజకీయ ప్రయాణం, భావితరాల భవిష్యత్తు కోసం ఆయన పడుతున్న తపన అదే సమయంలో నెల్లిమర్ల నియోజకవర్గంలో శ్రీమతి లోకం మాధవి అనునిత్యం చేస్తున్న పార్టీ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్న తీరు, చేస్తున్న దానధర్మాలు, ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ఆయన నిలబడుతున్న తీరు, ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆయన సమర్ధమైన నాయకత్వానికి ఆకర్షితులై. శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో ముంజేరు గ్రామ వైసీపీకి చెందిన 150 కుటుంబాలు జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. వీరందరికీ లోకం మాధవి జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపాడు గ్రామంలో తంబళ్ళపల్లి రమాదేవి పర్యటన



శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: పల్లె పధాన జనసేన కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పర్యటించారు. గ్రామంలో పర్యటించి గ్రామస్తులను కలిసి వారి సమస్యలను తెలుసుకొని, జనసేన టిడిపి ప్రభుత్వం స్థాపించిన వెంటనే వారి సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేస్తానని భరోసాను ఇచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గ్రామంలోని లోకేశ్వరి అమ్మవారి ఆలయం నుండి నియోజకవర్గ స్థాయిలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, చింతలపాడు గ్రామంలో జనసేన పార్టీ అభిమానులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో ఉన్నారు, మీరంతా ఏకం అయ్యి వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి, మన నందిగామ అభివృద్ధిని మనమే చేసుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండలాధ్యక్షులు వడ్డెల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు పురం శెట్టి నాగేంద్ర, జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.




జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో దద్దరిల్లిన 'జయహో బీసీ' బహిరంగ సభ

## సిఎం జగన్ ప్రకటించిన విజన్ విశాఖ ఒక డ్రామా: కోన తాతారావు




శతఘ్ని న్యూస్: విశాఖ, ద్వారకానగర్ – పౌర గ్రంధాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సి.ఎం జగన్ ప్రకటించిన విజన్ విశాఖపై కోన తాతారావు మాట్లాడుతూ.. మూడు రాజధానుల పేరుతొ మూడు ముక్కలాట ఇంకెన్నాళ్లు ఆడుతారు, ప్రజల చెవిల్లో ఎన్నిసార్లు పూలు పెడతారని, ముఖ్యమంత్రిగా విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేసి, ఇక్కడ నుంచే పాలన చేస్తానడం హాస్యాస్పదమని, జగన్ రెడ్డి మళ్లీ ప్రమాణ స్వీకారం చేసేది బంగాళాకాతంలోనే, ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఏపికీ వైసిపి నుంచి విముక్తి కలిగించే తీర్పు ఇవ్వబోతున్నారు. మీ మీద నమ్మకం లేక రెండోసారి వైసిపి రాదని వైసిపిని వీడి జనసేన–టిడిపి పార్టీల్లోకి లైన్ కడతున్నారు. దోపిడి, దౌర్జన్యం, భూకబ్జాల ద్వారా విశాఖ మహా నగరంగా ఎదగదు. పదే పదే విశాఖ రాజధాని అని చెప్పి 5 ఏళ్లలో విశాఖలో ఒక్క భవనం కూడా కట్టలేదు. జగన్ సతీమణి కోరిక మేరకు రుషికొండలో రాజ సౌదం మాత్రం కట్టుకున్నారు. ప్రశాంత నగరంగా ఉన్న విశాఖను అరాచకశక్తుల అడ్డాగా మార్చారు. గ్రాఫిక్స్ లో చూపించిన విజన్ విశాఖ రాజమౌళి చూపించిన బహుబలి గ్రాఫిక్స్ కు మించిపోయింది. గత ఏడాది జనవరి లో ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్ర సమ్మిట్ లో చేసుకున్న ఎమోయు లు ఎక్కడ పీపీపీ మోడ్ లో పెట్టుబడులు తెస్తామని చెప్పడం స్వలాభం కోసమే ఇప్పటికే పిపిపి మోడ్ లో నిర్మించిన గంగవరం పోర్టు ఆదానికి కారు చౌకగా అమ్మేసారు. ఉన్న పరిశ్రమలు వెళ్లగొట్టారు ప్రకటనలే తప్ప కొత్త పరిశ్రమలు తేలేకపోయారు. విశాఖ ప్రజల కోరుకునేది ఉపాధి, అభివృద్ధి తప్ప రాజధాని కాదు. ఇప్పటికే విశాఖలో రాజధాని పేరు చెప్పి సహజ వనరులు దోచుకోవడం, భూ కబ్జాలు చేయడం ద్వారా 26,000 కోట్లు ప్రజల ఆస్తులను లూటీ చేశారు. కన్వెన్షన్ సెంటర్, అంత్రజాతీయ క్రికెట్ స్టేడియయ్ వస్తే విశాఖ మహా నగరంగా మారిపోతుందా. 2019 లో సిఎం చెప్పిన విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఎక్కడ , గాజువాక, మధురవాడల మద్య నిర్మిస్తానన్న 12 ఫ్లై ఓవర్ ల్లో ఒక్కటైనా శంకుస్థాపన చేశారా విశాఖలో ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులన్నీ 18 వేల కోట్లకు తాకట్టు పెట్టేసారు. కడప నుంచి వచ్చిన రెడ్డి లు ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని, భూ దందాలపై రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాద్ రావు గతవారంలో వాక్యానించిన విషయం వైసిపి పాలనకు అద్దం పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో విశాఖ నార్త్ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, కార్పొరేటర్లు మూర్తి యాదవ్, దల్లి గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 07 మార్చి 2024







# శ్రీకాళహస్తి మార్పు కోసం జనసేనకి ఒక్క అవకాశం ఇవ్వండి!!



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో "జనసేన విజయ యాత్ర- ఎపి నీడ్స్ పవన్ కళ్యాణ్ కార్యక్రమం 71వ రోజులో భాగంగా బుధవారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి వినుత కోటా ఏర్పేడు మండలం, సీతారాం పేట గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ గారిని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటా గారిని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తు కి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నితీష్ కుమార్, వెంకట రమణ యాదవ్, నాయకులు గురు ప్రసాద్, జనార్దన్, మల్లింగుంట చిన్న మునయ్య, వెంకటముని, దుర్గ, జన సైనికులు భాను, రేవంత్, నాని, మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, పేట చంద్ర శేఖర్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, శారద, సురేష్, జ్యోతి రామ్, గరిక సురేష్, నక్కా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయలేని మంత్రి కాకాని సర్వేపల్లి నియోజకవర్గానికి అవసరమా



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, ఇడిమేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పలుకూరివారిపాలెం చెరువును ఆయకట్టు రైతులు, జనసైనికులతో కలిసి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ.. మిచౌంగ్ తుఫాన్ కారణంగా పలుకూరివారి పాలెం చెరువు కనీసం నాలుగువేల ఎకరాలకు సాగునీరు, 10 గ్రామాలకు తాగునీరు అందించేటువంటి చెరువు. ఈ చెరువు మీద పడి ఇక్కడ నుంచి దిగుకి సముద్రానికి వెళ్లేటువంటి పరిస్థితి. అయితే మిచౌంగ్ తుఫాన్ తాకిడి వల్ల ఎగువ నుంచి వచ్చిన నీళ్ల దాటికి రివిట్ మెంట్ వాళ్ళ కట్ట సగభాగం నాలుగు అడుగుల లోతు తెగిపోతే సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి కనీసం ఆ చెరువుని సందర్శించి కట్టని పరిశీలించే తీరిక లేకుండా పోయింది. కనీసం కట్ట మరమ్మతులు చేపిస్తామని చెప్పి హామీ ఇచ్చినటువంటి పరిస్థితి కూడా లేదు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నామమాత్రపు మంత్రి మాత్రమే ఈయన రైతులకి అండగా నిలిచే స్థితిలో లేడు. చెరువులను మరమ్మతులు చేయించడం గానీ ఆలోచన లేనటువంటి పరిస్థితి. కాబట్టి సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలారా ఒక క్షణం ఆలోచించండి. ఇటువంటి మంత్రిని, వైసీపీ ప్రభుత్వం ఈ సర్వేపల్లి నియోజకవర్గానికి అవసరమా. రేపు జరగబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం కలిసి ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం. సర్వేపల్లి నియోజకవర్గంలోని అనేక చెరువులని రిపేర్ చేయించుకొని రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా తయారు చేసుకుందాం. మన సర్వేపల్లి నియోజకవర్గంలోని రైతులని అన్ని విధాల ఆదుకుందాం. తాగునీరుకి, సాగునీరుకి కొరత లేకుండా కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని, వెంకటాచల మండల కార్యదర్శి శ్రీహరి చెంచయ్య, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నన్ను నమ్మండి మీకు నేను నిలబడతాను



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి ఉదయ్ శ్రీనివాస్ సూచన మేరకు పిఠాపురం నియోజవర్గం పిఠాపురం టౌన్ లో స్థానిక మిరపకాయల వీధిలో గడపగడపకి జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసుని ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమన్ని జనసేన పార్టీ నాయకులు చేపట్టారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రతి ఇంటికి పిలుపు నిచ్చారు. జనసేన పార్టీ అధికారంలో రాగానే పిఠాపురం పవన్ కళ్యాణ్ గారు ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతారని మాట ఇచ్చి ఉన్నారు. మాట ప్రకారం ఆయన పిఠాపురం టూరిజం మరియు ఆధునిక టెక్నాలజీతో గవర్నమెంట్ ఆసుపత్రులు, రైతులకు నీరు తెచ్చే బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిండు శ్రీను, టైల్స్ బాబీ, పెంకె జగదీష్, బీసీ నాయకులు శ్రీనివాస్, వినకొండ అమ్మాజీ, ముప్పన రత్నం మరియు పిఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో జనసేన కార్యాలయం ఏర్పాటు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో బొబ్బిలిలో నూతనముగా జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బొబ్బిలి నియోజకవర్గం జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బేబీ నాయన, రాష్ట్ర ప్రచార కమిటీ-ఉమ్మడి విజయనగరం జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీ కోట్ల కృష్ణ, పార్వతీపురం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త ఆదాడ మోహన్ రావు, బొబ్బిలి నియోజకవర్గం జనసేన నాయకులు మరియు ఎవేర్ ఫౌండేషన్ చైర్మన్ పెద్దింటి మనోజ్ కుమార్ (బాబి), రామభద్రపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు భవిరెడ్డి మహేష్, జనసేన నాయకులు పైలా హరిప్రసాద్, జమ్ము గణేష్, గండేటి శ్రీను, మహంతి ధనుంజయ, ఉల్లి సంతోష్, పూతి గౌరి శంకర్, నాగు, జనసేన వీరమహిళ బంటుపల్లి దివ్య మరియు జనసైనికులు, వీరమహిళలు స్థానిక టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా నెల్లూరు నగర జనసేన కార్యాలయం ప్రారంభం

శతఘ్ని న్యూస్: నెల్లూరు నియోజకవర్గం: నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ లో జనసేన నగర కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జనసైనికులకు అందుబాటులో ఉండేలా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన – టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో గత ఐదేళ్లుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి ఎక్కడకక్కడ నిలిచిపోయిందన్నారు. పేదల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. జనసేన నెల్లూరు నగర అధ్యక్షులు దుగిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి నేర్పాలన్నారు. ఎన్నికలను జనసైనికులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కొట్టే వెంకటేశ్వర్లు, అలియా, అజయ్ బాబు, కాంతర్, శ్రీకాంత్, ఆనంద్ నగర నాయకులు డివిజన్ ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 07 మార్చి 2024




## పంతం నానాజీ సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, వలసపాకల గంగరాజు నగర్ రోడ్ నెంబర్ 1 లో గల జనసేన పార్టీ కార్యాలయంలో వాకలపూడి సంతోష్ నగర్ ప్రాంత వైసీపీకి చెందిన యువత, పెద్దలు, మహిళలు సుమారు 30 మంది జనసేన నాయకులు గంటా ప్రసాద్, గేదల చిన్నరావు, ఎన్ శ్రీనివాస్, కె.శ్రీనివాస్ రావుల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మెండు సందీప్ నాయకత్వంలో జనసేన–టీడీపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికి జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానం పలికారు.



## జనసేన కార్యాలయం ప్రారంభించిన పంతం నానాజీ



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, నడకుదురు గ్రామ కమిటీ అధ్వర్యంలో బుధవారం పంతం నానాజీ చేతుల మీదుగా జనసేన పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంతం నానాజీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జనసేన–టీడీపి పార్టీ అఖండ మెజారిటీతో విజయ ఢంకా మోగిస్తోంది అని ధీమా వ్యక్తం చేశారు. జనం కోసం పవన్ – పవన్ కోసం మనం పాదయాత్ర ద్వారా ప్రతి గడపకు వెళ్లి తెలుసుకున్న సమస్యలను ఉమ్మడి ప్రభుత్వంలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చప్పిడి వెంకటేశ్వర రావు, దేవు వెంకన్న, జయేంద్ర బాబు, పోతల గోవింద్, యాసలపు విష్ణు, జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు మరియు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల రంగనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన తెలంగాణ మల్టీ జోన్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆవుల వెంకట రంగనాథ్ ని కూకట్ పల్లి జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కవలవడం జరిగింది. కలిసిన వారిలో కూకట్ పల్లి జనసేన పార్టీ కో–ఆర్డినేటర్ కొల్లా శంకర్, ఎ.రంగబాబు, నామన బుల్లిరాజు, దొరబాబు, అనిల్ కుమార్, వెంకట్ నారాయణ, మహేశ్వర్ రెడ్డి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఎండిసి నిర్వాసితులకు న్యాయం చెయ్యాలి!




శతఘ్ని న్యూస్: రైల్వే కోడూరు: ఏపీఎండిసి లాంటి తల్లిలాంటి సంస్థను ఈ రాష్ట్ర ప్రభుత్వం 7 వేల కోట్లకు తాకట్టు అంశము మరియు స్థానిక యువకులకు ఉద్యోగ భద్రత, ఓటియస్ ద్వారా సెటిల్మెంట్ అని ఇప్పటికి ఉద్యోగము రాని, రాయి ఇవ్వని వారికి న్యాయం చేయాలని, డేంజర్ జోన్ పేరుతో ఖాళీ చేయించిన నిర్వాసితులకు కొంతమందికి స్థలం కేటాయంచక పోవడం తదితర అంశాలమీద జనసేన, టీడీపీ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ జోన్ 1కన్వీనర్, కోకన్వీనర్లు జోగినేని మణి, పగడాల వెంకటేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లా చలపతి, అనుములగుండం చంద్రమోహన్, టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గుని పాటి రాయుడు, నారదాసు కృష్ణయ్య, పగడాల చంద్ర శేఖర్, పసుపులేటి వెంకట రమణ, రాగిపాటి విజయ్ కుమార్, దాసరి వీరేంద్ర, ఉత్తరాది శివకుమార్, అంకిశెట్టి మణి, హనుమంతు సునీల్, అనుమలగుండం హరికృష్ణ, నారాదాసు సునీల్, అరే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎన్నికల ఇన్చార్జిల నియామకం

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలం, కార్వేటి నగరం మండలానికి ఎన్నికల ఇన్చార్జిగా నూతనంగా నియమితులైన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగరం టౌన్ ఇన్చార్జ్ విజయ్ లను కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు ఆధ్వర్యంలో మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి అన్నామలై పార్టీ కార్యాలయంలో దుస్సాలవాతో సన్మానించి అభినందించడం జరిగింది.

మిగతా మండలాల్లో ఎన్నికల ఇన్చార్జిలుగా నియమితులైన వారు
పెనుమూరు మండలం– భాను ప్రసాద్
ఎస్.ఆర్ పురం మండలం – హరీశ్వర్
జిడి నెల్లూరు మండలం – జైపాల్ రాజు
వెదురుకుప్పం మండలం – యతీశ్వర్ రెడ్డి
పాలసముద్రం మండలం – బుర్రా వెంకటేష్



కార్వేటి నగరం మండలం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారు ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శోభన్ బాబు మాట్లాడుతూ జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆదేశాల ప్రకారం ఈ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్ ని అఖండ మెజారిటీతో గెలిపించుకొనే దిశగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.


## బీసీ డిక్లరేషన్ చరిత్రలో నిలిచిపోతుంది: పెంటేల బాలాజీ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, టీడీపీ–జనసేన ఆధ్వర్యంలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ చరిత్రలో నిలిచిపోనున్నదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీల స్థితిగతులు, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులు అధ్యయం చేసి బీసీ డిక్లరేషన్ ను 'జయహో బీసీ' సభలో ప్రవేశపెట్టారని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో బీసీలు ఎంతో నష్టపోయారని, వారికి మళ్లీ ఊపిరి ఇవ్వడానికి ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ రూపొందించారని తెలిపారు. ఈ అన్ని కులాలకు న్యాయం చేయటానికి. చిన్నా పెద్దా అన్ని కులాలకు తగిన నిధులు ఇచ్చి వారిని ఆదుకోవటానికి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలకు సమ ప్రాతినిధ్యం కల్పించటానికి టీడీపీ–జనసేన కూటమి సిద్ధంగా ఉందని వెల్లడించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం కల్పించబడుతుందని వెల్లడించారు. బీసీలు బ్యాక్ బోన్ అంటూ ఉపన్యాసాలు ఇచ్చి వారి ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ బీసీలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. బీసీ కేటగిరీల్లో 153 కులాలను గుర్తించి, 139 కార్పొరేషన్లు పెడతామన్నారని,. కేవలం 56 కార్పొరేషన్లు పెట్టి, వాటికి బడ్జెట్ కేటాయించకుండా, కనీసం కుర్చీలు కూడా లేకుండా చేశారని విమర్శించారు. శాశ్వత బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు కానీ, ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తలేదని మండి పడ్డారు. టీడీపీ–జనసేన కుటమి విజయంతోనే బీసీల అభ్యున్నతి ఆధారపడి ఉందని వెల్లడించారు. కుటమి అధికారంలోకి వస్తే బీసీ డిక్లరేషన్‌లో ప్రస్తావించిన విధంగా బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు, 50 ఏళ్లకే పెన్షన్లు, ప్రత్యేక రక్షణ చట్టం, స్థానిక సంస్థల్లో 34 రిజర్వేషన్లు. జనాభా ప్రాతిపదికన బీసీ కులాలకు కార్పొరేషన్ వీటితో పాటు అనేక హామీలు నెరవేరనున్నాయని వెల్లడించారు. బీసీ డిక్లరేషన్‌లోని అన్ని అంశాలను జనసైనికులు విస్తృతంగా ఆయా వర్గాల్లోకి తీసుకువెళ్లి వారి మద్దతు సమీకరించాలని బాలాజీ కోరారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 07 మార్చి 2024




## ప్రచార రథయాత్రతో వైసీపీ గుండెల్లో గుబులు



శతఘ్ని న్యూస్: రాజంపేట అర్బన్, రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ప్రముఖ ఎన్నారై సభ్యులు కొట్టే విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 25 జనసేన ప్రచార వాహనాలను రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అధికారి దినేష్ మరియు తెలుగుదేశం పార్టీ రీఛార్జ్ పద్యాల చెంగల రాయుడులు ప్రారంభించడం జరిగింది. ఈ ప్రచార రథయాత్రతో వైసీపీ గుండెల్లో గుబులు మొదలైందని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ లు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల రాయుడులు పేర్కొన్నారు. బుధవారం యల్లమ్మ ఆలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాలయం నుంచి 25 వాహనాలు తో రథయాత్రను బత్యాల, దినేష్ లు జెండా ఊపి అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా జనసేన పార్టీ కార్యాలయంలో అతికారి దినేష్ బత్యాలను శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బత్యాల, దినేష్ లు మాట్లాడుతూ మచిలీపట్నానికి చెందిన కొట్టే ఉదయ్ భాస్కర్ సోదరులు తమ సొంత నిధులతో ఈ వాహనాలను ఏర్పాటు చేసి రాష్ట్రం నలుమూలలకు పంపి జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలుతో పాటు జనసేన–టీడీపీ ఉమ్మడి లక్ష్యం, కార్యాచరణను జనాలలోకి తీసుకువెళ్లేందుకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా కొట్టే సోదరులు చేస్తున్న కృషి అనందనీయమని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను, దౌర్జన్య కాండను ఎండగట్టేందుకు ఈ రథయాత్ర దోహదపడుతుందని తెలిపారు. ఉమ్మడి పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడి రానున్న ఎన్నికలకు నేటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అవినీతి పాలనను అంతమొందించి టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి ప్రజలకు స్వర్ణమయమైన పాలనను అందించేందుకు ఇరు పార్టీలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టిన జగన్ రెడ్డి!



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి 46వ రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 49వ డివిజన్ లో పర్యటించి మహిళలతో మమేకమయ్యి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్ రెడ్డి ఆర్థిక సంక్షేభంలో నెట్టాడని రాష్ట్ర వార్షిక ఆదాయం కంటే వార్షిక అప్పులే ఎక్కువగా ఉన్నాయని ఉద్యోగ ఉపాధి కల్పనకూడా ఏమి లేదని దీనికి తోడు పేద ప్రజలను వైకాపా ప్రభుత్వం పట్టించుకోకుండా జగన్ రెడ్డి సామాజిక వర్గానికే కొమ్ము కాస్తు నామినేటెడ్ పదవులతో పాటు ప్రభుత్వ కాంట్రాక్ట్ లు వారికే కేటాయిస్తున్నారని జగన్ రెడ్డి సామాజిక సాధికారతను తుంగలో తొక్కరని బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు సముచిత స్థానం జనసేన టీడీపీ పార్టీలే కల్పిస్తాయని కనుక అందరు ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు మీ ఓటు వేసి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన యస్.సి సెల్ కార్యవర్గ సమావేశం




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ యస్.సి సెల్ కమిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో భాగంగా యస్.సి యువ నాయకులతో సమావేశమైనారు. ఈ సమావేశంలో దళితవాడల అభివృద్ధిపై చర్చ మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలపై ప్రతి కాలనీలో అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా యువకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నంద్యాల హరి, పులి నరసింహ, రాహుల్, రమేష్, సిద్దయ్య, కె.సాయి, పి.సాయికృష్ణ, పి.శివరామ్, దుర్గ, అజయ్, నందకుమార్, లక్ష్మయ్య, సుదీర్, బాబు మరియు జనసేన నాయకులు గురివిగారి వాసు తదితరులు పాల్గొన్నారు.




## యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్)నందు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ యస్.సి సెల్ కమిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో భాగంగా యస్.సి యువ నాయకులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో పాటూరు, సీతారామపురం, రామ్ నగర్, కొండ్లోపల్లె కు చెందిన 30 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నంద్యాల హరి, పులి నరసింహ, రాహుల్, రమేష్, సిద్దయ్య, కె.సాయి, పి.సాయికృష్ణ, పి.శివరామ్, దుర్గ, అజయ్, నందకుమార్, లక్ష్మయ్య, సుదీర్, బాబు, గురివిగారి వాసు తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 07 మార్చి 2024




## పిఠాపురం మహారాజ విగ్రహానికి నివాళులర్పించిన డా. పిల్లా శ్రీధర్



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం: పిఠాపురం పట్టణం నందు పిఠాపురం మహారాజా వారి 59వ వర్ధంతి సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ పిఠాపురం కోట గుమ్మం సెంటర్ నందు గల మహారాజా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ పిఠాపురం మహారాజ వారు విద్యకు ప్రాధాన్యత ఇస్తూ అప్పట్లోనే విద్య వల్లే అన్ని రంగాల్లోనూ యువత ముందుకు వెళుతుందని గ్రహించిన మహారాజ వారు అనేక విద్యాసంస్థలను నిర్మిస్తూ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పిఠాపురం కాకినాడ పెద్దాపురం అనేక చోట్ల లక్షల్లో డొనేషన్ వేస్తూ అనేక ఎకరాల స్థలాలు విద్య కోసం రాజావారు తన భూములను ఇవ్వడం జరిగిందని అదేవిధంగా లండన్ విదేశాల్లో కూడా విద్యకు ప్రాధాన్య ఇస్తూ విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాల్సి ఉందని పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియా ముందు వాపోయారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్స్ సర్పంచ్ గరగా సత్యనందరావు, పీ ఎస్.ఎన్ మూర్తి, మెల్లం రామకృష్ణ (టైల్స్ బాబీ), మాజీ నీటి సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చోడిశెట్టి శేషగిరిరావు, గంటా బాబీ, ఎంద్రపు శ్రీనివాసరావు, వినుకొండ అమ్మాజీ, ముప్పన్న రత్నం, మిరియాల చిట్టీ, నంద్యాల నాగబాబు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## బస్సు సర్వీస్ ల కొరకు జనసేన నాయకుల వినతి పత్రం




శతఘ్ని న్యూస్: ముట్లూరు గ్రామం నుంచి ప్రతిరోజు కొన్ని వేల మంది విద్యార్థులు, ప్రజలు ఆర్టీసీ బస్సుల ద్వారా రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అయితే ఆ బస్సుల సర్వీస్ లను ఇటీవల కాలంలో తగ్గించడం వలన మరియు ప్రస్తుతం నడిచే బస్సులు సకాలంలో నడవకపోవటం వలన విద్యార్థులు, గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిగణనలోనికి తీసుకుని బస్సు సర్వీస్ లు పెంచి సకాలంలో బస్సులు నడిచేవిధంగా అధికారులను ఆదేశించవాల్సినదిగా బుధవారం గుంటూరు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం అందించిన ముట్లూరు గ్రామ జనసేన పార్టీ నాయకులు.

## ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ




శతఘ్ని న్యూస్: కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం, అలమండ పంచాయతీ జనసేన నాయుకులు అప్పనవలస గ్రామ జనసేన నాయకులు గంట్యాడ భార్గవ నాయుడు శేఖర్ శరత్ అశోక్ జనసైనికులు వీరమహిళలు ఆధ్వర్యంలో అప్పన్నదొర వలస గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మరియు జిల్లా & నియోజకవర్గ నాయకులకి ఘన స్వాగతం పలుకుతూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, సాలూరు సమన్వయకర్త గేదెల రిసీవర్ధన్ కురుపాం నియోజకవర్గ సమన్వయ కర్త కత్రక మల్లేష్, పాలకొండ నియోజకవర్గం సమన్వయ కర్త నిమ్మల నిబ్రమ్ జిల్లా కార్యనిర్వహణ కమిటీ కార్యదర్శిలు నేరేడుపల్లి వంశీ, గార గౌరీ, పెంట శంకర్రావు(సంజు), నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ ఎల్ రంజిత్ కుమార్, లీగల్ సెల్ కేతిరెడ్డి అశోక్, పాలకొండ నియోజకవర్గ జనసేన నాయకులు జనసేన జానీ, టిడిపి వైస్ ఎంపిపి నరేష్, టిడిపి మండల నాయకులు దాస రామారావు నాయుడు, పిటిమండ ఎక్స్ ఎంపిటిసి లచ్చిరెడ్డి సుదర్శన్ రావు, రాంబద్రపురం వార్డు మెంబరు రమేష్, జనసేన నాయకులు రాజేష్, ధనుంజయ్, శ్రీను, పోలి నాయుడు, రమేష్, నవీన్, ధర్మ, ఏ.శంకర్రావు, నరేష్, శంకర్, శివ, తిరుపతి, ప్రేమ్ మరియు వివిధ నియోజకవర్గాల మండల జనసేన & తెలుగుదేశం నాయకులు, జనసైనికులు & కార్యకర్తలు పాల్గొన్నారు.

## సవితమ్మకి అభినందనలు తెలిపిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పెనుగొండ జిల్లా, పుట్టపర్తి: పరిగి మండలం, జనసేన మండల కన్వీనర్ సురేష్ తో కలిసి రొద్దం మండలం సీనియర్ నాయకులు నరహరి రొద్దం మండలం కార్యకర్తలతో వెళ్లి పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం & జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొద్దం మండలం నాయకులు శ్యాం, మధు, కొత్తపల్లి మధు, జై సింహా తదితరులు పాల్గొన్నారు.

## పెద ఇర్లపాడులో నూతన జనసేన కార్యలయ ప్రారంభోత్సవం




శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గం: పిసిపల్లి మండలం, పెద ఇర్లపాడు గ్రామంలో బుధవారం సాయంత్రము జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాస్ రమేష్ ఆధ్వర్యంలో పెద ఇర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ, నూతన పార్టీ కార్యలయం ప్రారంభం మరియు వీధిలైట్ల స్విచ్ ఆన్ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మరియు కనిగిరి నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి నాగరాజు మరియు టీడీపీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాయపాటి అరుణ, జిల్లా కార్యదర్శి రహిమల్లా మరియు టిడిపి పి.సి. పల్లి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య విచ్చేస్తున్నారు. జనసేన మరియు టీడీపి పార్టీల కనిగిరి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొనవలసిందిగా కోరుచున్నామని జనసేన పార్టీ పి.సి.పల్లి మండల అధ్యక్షులు బండారు రాజు మరియు పి.సి.పల్లి మండల జనసైనికులు మరియు పెద ఇర్లపాడు జనసైనికులు తెలియజేయడం జరిగింది.

## జంగాలపల్లి గ్రామంలో ఘనంగా జనసేన జెండావిష్కరణ




శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం: యాదమరి మండలం, జంగాలపల్లి గ్రామంలో బాలాజీ, నేతాజీ, కిరణ్, విక్కీ, ఉమాపతి, లక్ష్మీపతి, తులసి, మాధవ మరియు జంగాలపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో జనసేన- తెలుగుదేశం నాయకులు సమక్షంలో బుధవారం జెండావిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తులసీ ప్రసాద్, యాదమరి మండల అధ్యక్షులు కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొరార్జీ యాదవ్, బంగారు బాల్యం మండల అధ్యక్షులు జయప్రకాష్ మరియు ముఖ్య నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క ఆడపడుచు, గ్రామ పెద్దలు, యువకులు, వీర మహిళలు ఉమ్మడి పార్టీల సిద్ధాంతాలకు ఆకర్షితులై, రాబోవు ఉమ్మడి ప్రభుత్వం ద్వారా తమ ఊరికి మేలు జరుగుతుందని భావిస్తూ, ఉమ్మడి ప్రభుత్వానికి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మురళీమోహన్ గారు గ్రామస్తులు ఆదరణ చూసి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి వైపు నడిపిస్తానని వాగ్దానం చేశారు. ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పరిపాలించి, ఎన్నికలు సజావుగా ఎదుర్కోవలసిన సమయంలో ముఖ్యమంత్రి చేస్తున్న రెచ్చగొట్టి వాక్యాలు ప్రజాహితం కాదని, ఓడిపోతున్నామని భయంతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజలు వీటన్నిటినీ అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకునే దిశగా ముక్తకంఠంతో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ పుష్ప, ఉపాధ్యక్షులు ఢిల్లీ, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ ప్రభాకర్, వేముల పవన్, బోయపాటి పవన్, కార్యదర్శులు చంద్ర, నిఖిల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 07 మార్చి 2024


## సాంబమూర్తినగర్ ప్రాంతంలో జనసేన విజయీభవ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నేతృత్వంలో బుడితి హేమ, బుడితి సన్నీ ఆధ్వర్యంలో 6వ డివిజన్, సాంబమూర్తినగర్ ప్రాంతంలో విజయీభవ అనే వినూత్న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ ని స్థానిక ప్రజలు స్వాగతిస్తూ విజయహారతి పట్టారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను మేనిఫెస్టోను ఈ సందర్భంగా ముత్తా శశిధర్ వారికి వివరించారు. సమాజంలో చేనుకు నీరు ఎంత ముఖ్యమో చేతికి పని అన్నది కూడా అంతే ముఖ్యమని అన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమం అమలు పరిచేలా జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీలు దృష్టిపెట్టాయనీ మీరందరి ఆశీస్సులతో రాబోయే ఎన్నికలలో గెలుపు సాధించి ప్రజారంజక పాలనని సాధిస్తామని హామీనిచ్చారు. నేడు యువత ప్రోత్సాహంలేక భవిష్యత్తుపై ఆందోళనలో ఉందనీ తమ ప్రభుత్వం వచ్చాకా యువతకి జనసౌభాగ్య పథకంలో సొంతంగా వ్యాపారాలు, పరిశ్రమలు పెట్టుకుని ప్రయోజకులు అయ్యేలా బాధ్యత తీసుకుంటామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మల్లిజేటి లక్ష్మి, ఇసరుపు నితిన్, నల్ల నవీన్, మారకాని నితిన్, జాడ రాజు, పచ్చిపాల శీను తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ బిల్ పెంచిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో సిటీ సహాయ కార్యదర్శి మిరియాల హైమావతి ఆధ్వర్యంలో 36వ డివిజన్ గంజాం వారి వీధి ప్రాంతంలో కరెంట్ బిల్ పెంచిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈ అయిదేళ్ళ వై.సి.పి పాలనలో జగన్మోహన్ రెడ్డి 8 సార్లు కరెంటు ధరలను పెంచాడనీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే విధమై బాదుడే బాదుడు అని గొంతుచించుకుంటూ రాగాలు తీస్తే అదంతా పేదల మీద ప్రేమ అనుకుని మోసపోయామని ఇప్పుడు ప్రజలు గుర్తించారన్నారు. పోనీ ఇది ఇక్కడితో వదిలాడా అంటే వదలకుండా కరెంటు బిల్లులతో సంక్షేమ పథకాల లబ్దిదారుల అర్హతను ముడిపెట్టాడనీ, ప్రతి సంక్ష్యేమ పథకంకీ లంకె వేసి జాబితాలోంచి అర్హులను కుదించేసాడనీ అంతా మోసమే తప్ప పేదలు బాగుపడింది లేదని విమర్శించారు. రాబోయే జనసేన తెలుగుదేశం ఉమ్మడి కూటమిని ఎన్నుకుని తద్వారా ఏర్పడే ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలన పొందుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మిరియాల వీరనారాయణ రావు, సాధనాల గంగాధర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా జనసేన పార్టీ



శతఘ్ని న్యూస్: బాపట్ల జిల్లా, వేమూరు నియోజకవర్గం, వేమూరు మండలం చావలి గ్రామంలో ఫిబ్రవరి రెండు 2024 రాత్రి 10 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా సిగిరి శెట్టి యానాది ఇల్లు పూర్తిగా కాలిపోయింది. వారి కుటుంబానికి అండగా బుధవారం చావలి ఎంపీటీసీ గాజుల నగేష్ అధ్వర్యంలో దుస్తులు, వంట సామాగ్రి, సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ 12000 రూపాయలు ఆర్థిక సహాయం బాధిత సిగిరిసెట్టీ యానాది కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో తాడికొండ శివరామ కృష్ణ, సోమరౌతు బ్రహ్మం, సోమరౌతు వాలేశ్వరారావు, సోమారౌతు గోపాల కృష్ణ, జనసైనికులు పాల్గొన్నారు.

## అడబాల కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం, రామేశ్వరం గ్రామానికి చెందిన అడబాల కృష్ణ కాలం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులు కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ రాపాక రమేష్ బాబు, సఖినేటిపల్లి మండల అధ్యక్షులు గుబ్బల ఫణికుమార్, జనసేన నాయకులు కొనతం నరసింహ రావు, ఉండపల్లి అంజి, రాపాక మహేష్, పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్, ఉపేంద్ర నాని తదితరులు.

## ఒంటి మామిడి జంక్షన్ లో జగనన్న పాపాలు కార్యక్రమం

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో 41వ డివిజన్ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యకుమార్ ఆధ్వర్యంలో జగనన్న పాపాలు అనే కార్యక్రమం ఒంటి మామిడి జంక్షన్ సమీపంనందు జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ నమ్మి ఓటేసి గెలిపించిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకా ఎంతమోసపోయామో అప్పుడు తెలియటం మొదలైందని మధ్యతరగతి ప్రజలు భావించడం మొదలెట్టారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకమాట ముఖ్యమంత్రి అయ్యాకా ఒకమాట చూసి ఈమనిషా మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి ప్రజలను దారుణంగా మోసం చేసింది అని ఛీకొట్టడం మొదలెట్టారన్నారు. మసి పూసి మాయచేసిన ఈ జగన్మోహన్ రెడ్డిని తరిమికొట్టాలని ఈ జగనన్న పాపాలు ప్రజలు భరించలేమంటూ వాపోతున్నారనీ, రాబోయే ఎన్నికలలో జనసేనపార్టీ తెలుగుదేశంలకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, శ్రీమనారాయణ, మనోహర్ గుప్తా, సతీష్ కుమార్, ఆకుల శ్రీనివాస్, దుర్గాప్రసాద్, పలిక శివ, గంగాధర్, బ్రహ్మాజి, సుబారావు, రవిశంకర్, సుంకర రామక్రిష్ణ, రమణ, ఆకుల సత్యన్నారాయణ, రాజేంద్ర, హైమవతి, మరియా, బండి సుజాత, దీప్తి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## శరభవరంలో బాబు షూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: దేవిపట్నం మండలం, శరభవరంపంచాయతీ శరభవరంలో టీం –2 తరుపున బాబు షూరిటీ– భవిషత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ కార్యక్రమంను మండల పార్టీ ఉపాధ్యక్షులు మచ్చు త్రిమూర్తులు, క్లస్టర్ ఇంఛార్జి మగాపు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు జె.ఎస్.నగేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోళ్ల చంటి బాబు, అరకు పార్లమెంటు మచ్చు నాగేశ్వర రావు దేవి పట్నం సర్పంచ్ కుంజఒ రాజమణి, మండల తెలుగు యువత అద్యక్షులు లంక హరిబాబు, జనసేన మండల సీనియర్ కట్టూమూరి వీరబాబు, అయినవిల్లి భద్రం, నాయకులు మాజీ రైతు అద్యక్షులు జాన్నల రాంబాబు (నాని) జాన్నల శ్రీనివాసన్, బూత్ ఇంచార్జులు యాండ్ర ఆంజనేయులు, జోగి బాల కృష్ణ, యువత కార్యదర్శి జోగి చిన్న కాసు, జాన్నల రాంబాబు, చిక్కాల బురయ్య, చిక్కాల రామారావు, పులిబోను నాగ రాజు, కుంజఒ తాతాజీ, వీరపరాజు విజయ్, కోసు శాంతకుమారి, తెల్లం చిన్నాలమ్మ, నరుకుల మంగ, జోగి మరియమ్మ, కొల్లేటి రమణ, ఖైని శ్రీను, కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.








# ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ప్రవీణ్ ఆదిత్య నియామకం నిబంధనలకు విరుద్ధం

శతఘ్ని న్యూస్: విజయనగరం: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా గారిని కలిసి, నాలుగు సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం తూర్పు గోదావరి జిల్లాలో పనిచేసిన ఐ ఏ ఎస్ ఆఫీసర్ అయిన సీ వీ ప్రవీణ్ ఆదిత్య గారిని 37–పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించడం భారత ప్రధాన ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధమని, కాబట్టి అతన్ని వెంటనే రిటర్నింగ్ అధికారిగా తీసివేయాలని వ్రాత పూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ చైర్మన్ సాంబశివ ప్రతాప్, సెక్రటరీ కోటేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

# బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు

శతఘ్ని న్యూస్: తిరుపతి సిటీ: బీసీలకు డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా.. తిరుపతిలో టీడిపి, జనసేన నేతలు బాలాజీ కాలనీ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలతో నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి, చంద్రబాబు నాయుడుకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల అభ్యున్నతికి పాటుపడేది ఒక్క జనసేన, టీడిపి పార్టీలేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తిరుపతి నగర్ అధ్యక్షుడు రాజారెడ్డి, బాబ్జి, కొండా రాజమోహన్, ముక్కు సత్యవంతుడు, దినేష్ జైన్, హిమవంత్, రాజేష్ ఆచారి, రమేష్ నాయుడు, కిషోర్, వంశీ, మనోజ్, వినోద్, మునస్వామి, పురుషోత్తం, రవికుమార్ తదితరులు.. టిడిపి ఇన్చార్జ్ సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, రాష్ట్ర, జిల్లా, నగర మహిళ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నరసాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, శంఖారావం సూపర్ సిక్స్ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: రంపచోడవరం నియోజకవర్గం: రంపచోడవరం ఇన్చార్జి వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు మారేడిమిల్లి మండలం, దొర చింతలపాలెం పంచాయతీ పరిది నరసాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మారేడుమిల్లి మండల అధ్యక్షులు గురుకు శేష కుమార్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి పల్లాల ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, శంఖారావం సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మల్లా దుర్గా ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు కర్రి సన్యాసి రెడ్డి, మండల కార్యదర్శి కట్రం సోమరాజు, ఎస్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి విండెల గోపి, యూనిట్ ఇంచార్జ్ అందాల సూర్యనారాయణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సుండం అబ్బాయి, దొర భూత్ ఇంచార్జ్ సుండం ప్రకాశరావు, వార్డ్ మెంబర్ కట్రం రామయ్యమ్మ, గ్రామ కమిటీ సెక్రటరీ సొల్లం కామన్న దొర, పుసం అబ్బాయి దొర, కట్రం అప్పన్న దొర, యూత్ లీడర్ సుండం రామన్న దొర, సీనియర్ నాయకురాలు సుండం లక్ష్మి, సోల్లం రమ్య తదితరులు పాల్గొన్నారు.







